www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

తిరుపతి

శనివారం | 12-10-2024 | పేజీలు: 12 + 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | తిరుపతి

Tirupathi | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru





మహారథంపై మహామూర్తి

కల్కిగా రాత్రి అశ్వవాహనంపై శ్రీవారి దర్శనం

నేటి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు పూర్తి

భక్తి శ్రద్ధలతో భక్తులు తాళ్లతో లాగుతుండగా, మహారథంపై దేవేరులతో కలిసి నాలుగు మాడవీధుల్లో మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు మొదలైన రథోత్సవం.. 9.35 గంటల వరకు సాగింది. ఇక, రాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి వాహనమైన అశ్వవాహనంపై మలయప్పస్వామి కల్కి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరిదైన ఈ వాహన సేవకు భక్తులు తరలిరావడంతో గ్యాలరీలన్నీ నిండిపోయాయి. శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తవుతాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



భారీ భక్తజన సందోహం మధ్యన మహారథంపై ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

తిరుమల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం జరగనున్న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వరాహస్వామి ఆలయం వద్ద పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వా



మికి, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, ఆ తర్వాత చక్రస్నానం నిర్వహిస్తారు. దీనికోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని టీటీడీ కోరింది. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. ఇక, శ్రీవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించే వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో 1,200 కిలోల పుష్పాలు, 10 వేల కట్‌ఫ్లవర్స్‌తో అలంకరణలు చేపట్టారు.

తుది ఘట్టాన్నీ విజయవంతం చేద్దాం



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన చక్రస్నానం ఘట్టాన్నీ విజయవంతం చేద్దామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. శనివారం ఉదయం జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో అధికారులతో సమీక్షించారు. పుష్కరిణిలో అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని సూచించారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సీవీఎస్వోను ఆదేశించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. పుష్కరిణిలో లోపల స్థలం పరిమితంగా ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా పనిచేయాలన్నారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్టు సీవీఎస్వో శ్రీధర్ వివరించారు. జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాకు భారీ వర్షసూచన

- 14 నుంచి 16 వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 11: రాబోయే మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని కాబట్టి గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బియ్యం, కందిపప్పు తదితరాలు తగినంత స్టాక్ అందుబాటులో ఉండేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్‌శాఖ వారు జనరేటర్లను అందుబాటులో ఉండేలా, శిథిలావస్థ భవనాలు, పూరిగుడిసెల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

నోటిఫికేషన్

నెం.I/డిసిల్టింగ్/తేది: 11-10-2024

డి.పి.సి. తిరుపతి జిల్లా వారు 1. పెళ్లకూరు మండలము, పుల్లూరు గ్రామము పాలచూర్ ఆనికట్ అప్ స్ట్రీమ్, 2. పెళ్లకూరు మండలము, దిగువచలకూరు గ్రామము పాలచూర్ ఆనికట్ డౌన్ స్ట్రీమ్ మరియు 3. కోట మండలము, గూడలి గ్రామము స్వర్ణముఖి బ్యారేజ్ వద్ద డీసిల్టేషన్ (1.920 హెక్టర్స్, 1.821 హెక్టర్స్ మరియు 2.300 హెక్టర్స్ ఏరియా) కోసము ఆసక్తిగల సంస్థల నుండి APPCB నుండి స్వీకరించిన సమ్మతి మేరకు CTE ఆర్డర్ 1. TPT-112/APPCB/ZO-TPT/CTE/2024 -398, Dt. 30-09-2024, 2. TPT - 113/APPCB/ZO-TPT/CTE/2024-397, Dt. 30-09-2024 3. TPT - 111/APPCB/ZO-TPT/CTE/2024-399, Dt. 30-09-2024 మరియు CTO ఆర్డర్ నెం.1. TPT-112/APPCB/ZO-TPT/CTO/2024-404, Dt: 07-10-2024, 2. TPT-113/APPCB/ZO-TPT/CTO/2024 -405, Dt.07-10-2024, 3. TPT-111/APPCB/ZO-TPT/CTO/2024-403, Dt.07-10-2024, దరఖాస్తులు కోరింది. మానవశక్తి ద్వారా డీసిల్టింగ్ మరియు సమీపములోని నిర్దేశిత డంపింగ్ పాయింట్‌కు ఉపయోగకరమైన మెటీరియల్‌ను రవాణా చేయడానికి అయ్యే ఖర్చు ఒక మెట్రిక్ టన్నుకు గాను రూ॥ 135/- (పన్నులు అదనం)గా నిర్ణయించబడియున్నది. కావున ఆసక్తిగల సంస్థలు, సొసైటీలు మరియు వ్యక్తులు తమ ఆసక్తి లేఖను తేదీ: 12-10-2024 నుండి 14-10-2024న సాయంత్రము 5.00 లోపు కార్యనిర్వాహక ఇంజనీరు, నెల్లూరు దక్షిణ విభాగము, గూడూరు, తిరుపతి జిల్లా నందు సమర్పించగలరు. ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసే అధికార యంత్రాంగానికి ఈ నోటిఫికేషన్ వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి పూర్తి అధికారాలు ఉంటాయి.

సం/- జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
విజయ దశమి శుభాకాంక్షలు
తిరుపతి





శనివారం | 12-10-2024 | పేజీలు: 12 + 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | తిరుపతి

Tirupathi | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

కల్కిగా రాత్రి అశ్వవాహనంపై శ్రీవారి దర్శనం

నేటి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు పూర్తి

భక్తి శ్రద్ధలతో భక్తులు తాళ్లతో లాగుతుండగా, మహారథంపై దేవేరులతో కలిసి నాలుగు మాడవీధుల్లో మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు మొదలైన రథోత్సవం.. 9.35 గంటల వరకు సాగింది. ఇక, రాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి వాహనమైన అశ్వవాహనంపై మలయప్పస్వామి కల్కి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరిదైన ఈ వాహన సేవకు భక్తులు తరలిరావడంతో గ్యాలరీలన్నీ నిండిపోయాయి. శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తవుతాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

మహారథంపై మహామూర్తి





భారీ భక్తజన సందోహం మధ్యన మహారథంపై ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

తిరుమల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం జరగనున్న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వరాహస్వామి ఆలయం వద్ద పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వా



మికి, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, ఆ తర్వాత చక్రస్నానం నిర్వహిస్తారు. దీనికోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని టీటీడీ కోరింది. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. ఇక, శ్రీవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించే వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో 1,200 కిలోల పుష్పాలు, 10 వేల కట్‌ఫ్లవర్స్‌తో అలంకరణలు చేపట్టారు.

తుది ఘట్టాన్నీ విజయవంతం చేద్దాం



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన చక్రస్నానం ఘట్టాన్నీ విజయవంతం చేద్దామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. శనివారం ఉదయం జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో అధికారులతో సమీక్షించారు. పుష్కరిణిలో అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని సూచించారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సీవీఎస్వోను ఆదేశించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. పుష్కరిణిలో లోపల స్థలం పరిమితంగా ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా పనిచేయాలన్నారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్టు సీవీఎస్వో శ్రీధర్ వివరించారు. జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాకు భారీ వర్షసూచన

- 14 నుంచి 16 వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 11: రాబోయే మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని కాబట్టి గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బియ్యం, కందిపప్పు తదితరాలు తగినంత స్టాక్ అందుబాటులో ఉండేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్‌శాఖ వారు జనరేటర్లను అందుబాటులో ఉండేలా, శిథిలావస్థ భవనాలు, పూరిగుడిసెల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.



నోటిఫికేషన్
నెం.1/డిసిల్టింగ్/తేది: 11-10-2024

డి.పి.సి. తిరుపతి జిల్లా వారు 1. పెళ్లకూరు మండలము, పుల్లూరు గ్రామము పాలచూర్ ఆనికట్ అప్ స్ట్రీమ్, 2. పెళ్లకూరు మండలము, చిగురుపాలకూరు గ్రామము పాలచూర్ ఆనికట్ డౌన్ స్ట్రీమ్ మరియు 3. కోట మండలము, గూడలి గ్రామము స్వర్ణముఖి బ్యారేజ్ వద్ద డీసిల్టేషన్ (1.920 హెక్టార్స్, 1.821 హెక్టార్స్ మరియు 2.300 హెక్టార్స్ ఏరియా) కోసము ఆసక్తిగల సంస్థల నుండి APPCB నుండి స్వీకరించిన సమ్మతి మేరకు CTE ఆర్డర్ 1. TPT-112/APPCB/ZO-TPT/CTE/2024 -398, Dt. 30-09-2024, 2. TPT - 113/APPCB/ZO-TPT/CTE/2024-397, Dt. 30-09-2024 3. TPT - 111/APPCB/ZO-TPT/CTE/2024-399, Dt. 30-09-2024 మరియు CTO ఆర్డర్ నెం.1. TPT-112/APPCB/ZO-TPT/CTO/2024-404, Dt: 07-10-2024, 2. TPT-113/APPCB/ZO-TPT/CTO/2024 -405, Dt.07-10-2024, 3. TPT-111/APPCB/ZO-TPT/CTO/2024-403, Dt.07-10-2024, దరఖాస్తులు కోరింది. మానవశక్తి ద్వారా డీసిల్టింగ్ మరియు సమీపములోని నిర్దేశిత డంపింగ్ పాయింట్‌కు ఉపయోగకరమైన మెటీరియల్‌ను రవాణా చేయడానికి అయ్యే ఖర్చు ఒక మెట్రిక్ టన్నుకు గాను రూ॥ 135/- (పన్నులు అదనం)గా నిర్ణయించబడియున్నది. కావున ఆసక్తిగల సంస్థలు, సొసైటీలు మరియు వ్యక్తులు తమ ఆసక్తి లేఖను తేదీ 12-10-2024 నుండి 14-10-2024న సాయంత్రము 5.00 లోపు కార్యనిర్వాహక ఇంజనీరు, నెల్లూరు దక్షిణ విభాగము, గూడూరు, తిరుపతి జిల్లా నందు సమర్పించగలరు. ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసే అధికార యంత్రాంగానికి ఈ నోటిఫికేషన్ వాయిదా వేయడానికి లేదా రద్దు చేయడానికి పూర్తి అధికారాలు ఉంటాయి.

సం/- జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా




వైభవంగా కల్యాణ వెంకన్న రథోత్సవం

● నేడు చక్రస్నానం

తిరుపతి రూరల్, అక్టోబరు 11: తిరుపతి రూరల్ తుమ్మలగుంట కల్యాణ వెంకటేశ్వరుని రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బ్రహ్మరథంపై ఊరేగారు. భక్తుల గోవిందనామ స్మరణ, కర్పూర హారతులు, కళాబృందాల ప్రదర్శనల నడుమ స్వామివారి రథోత్సవం కన్నులపండువగా సాగింది. రాత్రి స్వామివారు కల్కి అవతారంలో అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదవ రోజైన శనివారం ఉదయం చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి.











వీనులవిందుగా గాత్రకచేరి

తిరుచానూరు, అక్టోబరు 11: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో శుక్రవారం రాత్రి హిమబిందు, సృజన, భగత్, వర్షిక గాత్రకచేరి వీనుల విందుగా సాగింది. అన్నమయ్య కీర్తనలు, భక్తిగీతాలను ఆలపించి, ఆకట్టుకున్నారు. దేవానంద్(పియానో), హరి కాదిరి(మృదంగం) వాయిద్య సహకారం అందించారు. ఏవో ఖాదరవల్లి ప్రశంసాపత్రాలు అందజేశారు.

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 1023/2021

Canara Bank, Formerly Known as Syndicate Bank, Tiruchanur. ...Plaintiff

Vs.

M.Lalini & anothers ...Defendants

SUMMONS TO DEFENDANT No.1 & 2

D1) M.Lalini W/o M.Manju, D.No.3-8/1, Kothaveedhi, Tiruchanur
D2) K.Aruna W/o K.Lokanadha Reddy, D.No.3-81/2, New Street, Tiruchanur, Tirupati Rural Mandal

Please take suit summons that in the above suit filed by the plaintiff against you is posted to 16.10.2024 for your appearance before the above Court. If you got any objections attend the above date 10.30 and file the same failing which the matter will be decided exparte.

Hearing Date: 16.10.2024

MAVILLA HARISH
Advocate, Tirupati Cell: 9949992779

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారుడు తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయితి, GO's కాలనీ, డి.నెం.2-388లో కాపురముండు కాయం సుబ్బయ్య గారి కుమారుడు కాయం రామక్రిష్ణయ్య గారు క్రింది స్థిరాస్తిని తేది. 17.09.2012న డాక్యుమెంట్ నెం.3647/2012 ద్వారా విక్రయము పొంది స్వాధీనానుభవంలో ఉన్నారు. సదరు స్థిరాస్తికి సంబంధించి మూలపత్రము డాక్యుమెంట్ నెం.453/1976 తేది. 03.04.1976 మరియు దానికి సంబంధించిన అలాట్‌మెంట్ ప్రొసీడింగ్స్ పాతవి అయిపోయినందున లామినేట్ చేసి భద్రపరిచినారు. మరియు ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా RASMECC, Tirupati నందు లోన్ కొరకు దరఖాస్తు చేసినందున సదరు మూల పత్రములు ల్యామినేట్ అయినందన క్రింది స్థిరాస్తికి సంబంధించిన ఏవేని అభ్యంతరములు ఉన్నయెడల క్రింది అడ్రసుకు 7 రోజులలోగా తెలియజేయగలరు.

షెడ్యూలు: తిరుపతి డి., తిరుపతి రూరల్ సబ్ డి., తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయితి, నెం.54 చెర్లోపల్లి గ్రామ లెక్కదాఖలా, సర్వే నెం.191, GO's కాలనీ లేఅవుట్ ప్లాట్ నెం.210, డి.నెం.2-388కి కొలతలు తూర్పు-పడమర: 69 అ॥, ఉత్తరం-దక్షిణం: 55 అ॥ మొత్తం విస్తీర్ణం 3795 చ॥అ॥ లేదా 421.66 చ॥గ॥ **హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పు గల రోడ్, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం.211 భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం.209 భూమి

దేశినేని జయచంద్ర, అడ్వకేట్,
డి.నెం.23-15-80/1ఎ, పద్మావతి నగర్, తిరుపతి
సెల్: 9848124167




















తిరసంలో సభ్యులుగా చేరండి

తిరుపతి (కల్చరల్), అక్టోబర్ 11 : తిరుపతి జిల్లాలోని కవులు, రచయితలు తిరుపతి జిల్లా రచయితల సంఘం(తి.ర.సం)లో సభ్యులుగా చేరాలని కార్యవర్గం కోరింది. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ డిసెంబరు 25వ తేదీన తిరసం వ్యవస్థాపక దినోత్సవం ఉందని, ఆ లోగా జిల్లా పరిధిలోని రచయితలు, కవులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వం తీసుకోవడానికి రూ.1,116 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబరు 20వ తేదీ వరకు సభ్యులు చేరవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు కార్యనిర్వాహక అధ్యక్షుడు తోట వెంటకేశ్వర్లును 9704659343లో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

మద్యం షాపులకు 162 దరఖాస్తులు



చంద్రగిరి, అక్టోబరు 11: చంద్రగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 17 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా 162 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సీఐ ఫణీంద్ర తెలిపారు. చంద్రగిరి మండలంలో 7 షాపులకు 82, పాకాల 5 షాపులకు 30, చిన్నగొట్టిగల్లు 3 షాపులకు 29, ఎర్రావారిపాళెం 2 షాపులకు 21 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. గడువు పొడిగింపుతో దరఖాస్తులు పెరిగినట్లు వివరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, Avula Prasad S/o Avula Penchala Reddy (Old Name) R/o Perimidi Village Balayapalli Mandal Old Spsr Nellore Dt New Tirupati Dt Ap Have Changed My Name To Avula Prasad Reddy

AJT - 1382

GYNAECOLOGY

గత 19 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిరా క్లినిక్‌లో సేవలందించిన డా॥యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్, డా. ఎం.మమత, MBBS, MD (OBG) స్త్రీల వైద్య నిపుణులు, ఇందిర హాస్పిటల్, స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల, శిపశక్తి కళ్యాణమండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. సంప్ర. : 0877-2222606, 73375 56382

AJT - 196790

కావలెను

తిరుపతి హోటల్ /మెస్ నందు పనిచేయుటకు సప్లయర్స్ (ఫుల్‌టైం / పార్ట్‌టైం) అసిస్టెంట్ కుక్ (ఫుల్ టైం) కావలెను. @ సెల్: 99599 30004, 90305 09198.

AJT-4326

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647

AJA- 198091

అర్చకులు కావలెను

రాజమహేంద్రవరం, ప్రక్కన ధవళేశ్వరంలో వెంచేయున్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయం నందు పూజా కైంకర్యములు నిర్వహించుటకు పూజా విధానము తెలిసిన అర్చకులు కావలెను. వారి అర్హతను బట్టి 8వేల నుండి 15 వేల వరకు జీతం ఇవ్వబడును. ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. సెల్: 9865008386, 6303310832

AJD:186691

TOLET

Tirupati, L.S.Nagar, Near Vidyanagar Colony, 1st & 2nd Floors 3 BHK. Rent 25,000 top Floor Single room and car parking facilities Cont. : 98852 14247

AJT - 200560

TO-LET

తిరుపతి లీలా మహల్ సర్కిల్‌లో విఘ్నేష్ టవర్స్ 501, 502 (2300) స్క్వేర్ ఫీట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ఫుల్ ఫర్నిచర్ క్యాబిన్ అద్దెకు ఇవ్వబడును 98667 26232

AJT -196861

RHEUMATOLOGY

డా.పి. దామోదరం, MD., DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్లవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp: SBH Bank, జయనగర్, తిరుపతి. సెల్: 9391344644, 7702322499

AJT-196791

FLAT FOR SALE

Ready to Occupy : తిరుపతి, గొల్లవానిగుంట 150 అ. రోడ్‌లో & చెన్నై-బెంగుళూరు NHకి దగ్గర, మల్లంగుంటలో 2 BHK, 3 BHK Flats అమ్మబడును. Free Car Facility to visit. Cell : 72880 55456, 63023 03567

AJT - 4345

PLOTS FOR SALE

ఏర్పేడు మండలం గుడిమల్లం, సర్వే నెంబర్ 172 పుంజా 5 ఎకరాలు సెటిల్మెంట్ భూమి అమ్మబడును. ఎకరా 16 లక్షలు కాంపౌండ్ గేట్ ఇల్లు ఉంది రోడ్డు సౌకర్యం తక్కువ. సెల్ : 97045 82084

AJT - 4332

FLAT FOR SALE

Ready to Occupy : తిరుపతి, గొల్లవానిగుంట 150 అ. రోడ్‌లో & చెన్నై-బెంగుళూరు NHకి దగ్గర, మల్లంగుంటలో 2 BHK, 3 BHK Flats అమ్మబడును. Free Car Facility to visit. Cell : 72880 55456, 63023 03567

AJT - 4345

FLAT FOR SALE

తిరుపతి, తిరుచానూరు మెయిన్‌రోడ్డుకు దగ్గరగా వుండు పద్మావతిపురంలోని అపార్ట్‌మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో తూర్పు ముఖం కలిగిన 975 Sq. Ft., 2BHK పూర్తిగా కబోర్డ్స్ వున్న ఫ్లాట్‌ను అమ్మబడును. నో బ్యాంక్ లోన్ / REGN / కార్ పార్కింగ్ (32 లక్షలు). సెల్ : 93904 07075, 85550 11619

AJT - 200559

WANTED

తిరుపతి ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ టీం లీడర్స్ మరియు ఏజెంట్స్ కావలెను. కంపెనీకి డైరెక్ట్ : 94903 19136

AJT - 200554

NEUROLOGIST

డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.

AJT - 196792

LEASE / RENT

తిరుపతి జీవకోన 60' రోడ్డు No 21-8-404, G+2 భవనము (1900 X 3 చ అ) అన్ని వ్యాపారములు, ఆఫీసులు, కాలేజీ, విద్య, వైద్య సంస్థలకు అనుకూలం సంప్ర:99633 52172

AJT - 4335

TO-LET

రేణిగుంట (శ్రీకాళహస్తి రోడ్ కొత్త చెక్ పోస్ట్ వద్ద 30X70 2 అంతస్తుల భవనం వాటర్, పార్కింగ్ సౌకర్యం గల రెస్టారెంట్లకు వైన్ షాపులకు హాస్పిటల్స్‌కు బాడుగకు ఇవ్వబడును. సెల్ : 97045 82084

AJT - 4333

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిరుపతి అర్బన్, అక్టోబరు 11: నగర పరిధిలోని విద్యుత్ ఉప కేంద్రాలు, లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. తిరుపతి గ్రామీణ మండలం పరిధిలో మంగళం, శెట్టిపల్లె, పి.డి.నగర్, చెన్నాయగుంట, వెంకటరెడ్డికాలనీ, ఎస్వీఐ కాలనీ, రెడ్డి అండ్ రెడ్డికాలనీ, దొడ్డాపురం తదితర ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఆపేయనున్నారు. వినియోగదారులు సహకరించాలని పట్టణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.88 కోట్లు

తిరుమల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.88 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం లెక్కించి శుక్రవారం ఉదయం ప్రకటించింది. ఇక, గురువారం 60,775 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 25,288 మంది తలనీలాలు సమర్పించారు.



అలరించిన సంగీత నీరాజనం


తిరుపతి(కల్చరల్), అక్టోబరు 11: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వాయిద్య సంగీత నీరాజనం ఆహూతులను అలరించింది. ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, వారి శిష్యబృందం మరి వేరేగతి ఎవరమ్మా (శ్యామశాస్త్రి), ఎందరలమహానుభావులు, తెలిసి రామ చింతనతో, బంటురీతి కొలువైతి (త్యాగరాజు) వంటి కీర్తనలను మృదంగం, వీణ, వయోలిన్, వేణువు, ఘటంపై పలికించిన తీరుకు సభ పులకించింది. మృదంగ విద్వాంసులు తిరుపతి సుధాకర్, వేణువు అధ్యాపకులు అంబడిపూడి చెన్నయ్, ఉప్పలధడియం భరత్ శర్మ, వంశీకృష్ణ, ఎల్.ప్రసాద్ ఈ సంగీత విన్యాసంలో పాల్గొన్నారు. వారికి టీటీడీ అధికారులు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

ఉత్సవ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 11: జిల్లాలో అమ్మవారి ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయా ప్రాంతా ల్లో చోరీల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.


ఆలయాలకు స్వయం ప్రతిపత్తి అభినందనీయం

తిరుపతి(కల్చరల్), అక్టోబర్ 11 : ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినం దనీయమని రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు, టీడీపీ నేత చిత్రపు హనుమంతరావు పేర్కొన్నారు. 11 ప్రముఖ ఆలయాల్లో నిర్వహించే పూజాదికాలలో ఆలయాధికారుల ప్రమేయం లేకుండా, ఆగమ పండితుల సలహా సంఘం పర్యవేక్షణలో జరిగే విధంగా జీవో 203 విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



బ్రహ్మోత్సవాల్లో ఆర్టీసీకి రూ.6.81కోట్ల రాబడి

తిరుపతి(ఆర్టీసీ), అక్టోబరు 11: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రికార్డుస్థాయిలో భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమల కొండకు రాకపోకలు సాగించారు. ఈ మేరకు ఉత్సవాల ఏడు రోజులకుగాను 404 బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు 13,566ట్రిప్పులతో 3,68,626మంది.. తిరుమల నుంచి తిరుపతికి 13,633ట్రిప్పులలో 4,82,189మంది ప్రయాణించారు. మొత్తం 8,50,815మంది రాకపోకలు సాగించారు. ఈ క్రమంలో రాబడి కూడా దాదాపు రూ.6.81కోట్లు సమకూరింది.



శ్రీకాళహస్తి, చంద్రగిరి, సూళ్లూరుపేటల్లో

మద్యం సిండికేట్లు!

- సగటున ఒక దుకాణానికి 5 నుంచి 9 దరఖాస్తులే
- అధికార పార్టీ నేతల జోక్యమే కారణం
- శ్రీకాళహస్తిలో 12 దుకాణాలకు 112 అప్లికేషన్లే
- ఓజిలిలో రెండింటికి 50 మంది పోటీ
- తిరుపతిలో పోటాపోటీగా..

జిల్లాలో మద్యం దుకాణాల దరఖాస్తులను పరిశీలిస్తే శ్రీకాళహస్తి, చంద్రగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలో సిండికేట్లు చక్రం తిప్పినట్టు స్పష్టంగా వెల్లడవుతోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో మద్యం దుకాణానికి సగటున ఐదు నుంచి తొమ్మిది దరఖాస్తులే వచ్చాయి. అధికార పార్టీ నేతల జోక్యమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. తిరుపతి అర్బన్, రూరల్ మండలాల్లో మాత్రం పోటాపోటీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 227 మద్యం దుకాణాలకు 3701 దరఖాస్తులు అందాయి.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ ముఖ్యనేత జోక్యంతో మద్యం షాపులకు దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. శ్రీకాళహస్తి పట్టణంలో 12 షాపులకు గానూ 112 దరఖాస్తులే వచ్చాయి. అంటే సగటున షాపునకు 9 దరఖాస్తులు వచ్చినట్టు లెక్క. అలాగే తొట్టంబేడు మండలంలో మూడు షాపులకు 16 వచ్చాయి. ఒకో షాపు కోసం కనీసం పది చొప్పున దరఖాస్తులు రావాలి. కానీ ఐదు చొప్పునే వచ్చాయి. ఏర్పేడు మండలంలో ఏడింటికి 44 దరఖాస్తులు వచ్చాయి. సగటున 6 వచ్చినట్టు లెక్క. ఇక, జిల్లాలోని ఓజిలి చాలా చిన్న మండలం. ఈ మండలంలో రెండు షాపులుంటే 50 దరఖాస్తులు వచ్చాయి. అంటే సగటున 25 దరఖాస్తులు. ఈ చిన్న మండలంలోనే ఇన్ని దరఖాస్తులు వస్తే శ్రీకాళహస్తి వంటి పెద్ద పట్టణంలో సగటున 9 దరఖాస్తులు రావడం గమనార్హం. అధికార పార్టీకి చెందిన ముఖ్యనేత సిండికేట్ ఏర్పరిచినట్టు సమాచారం. డిప్‌లో కూడా తాను చెప్పిన వారికే షాపులు ఇవ్వాలని లేదంటే సస్పెండ్ చేయిస్తానని అధికారులను బెదిరిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

- చంద్రగిరి నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. చంద్రగిరి మండలంలో 7 షాపులకు 81 దరఖాస్తులు అందాయి. దుకాణానికి సగటున 12 దరఖాస్తులు. పాకాల మండలంలో 5 షాపులకు 28 దరఖాస్తులు వచ్చాయి. సగటున 6 దరఖాస్తులు. చిన్నగొట్టిగల్లు మండలంలో 3 షాపులుంటే సగటున 9 లెక్కన మొత్తం 28 దరఖాస్తులే వచ్చాయి. రామచంద్రాపురం మండలంలో 4 షాపులుండగా సగటున 8 చొప్పున 33 దరఖాస్తులు అందాయి. జాతీయ రహదారుల కనెక్టివిటీ వున్న ఈ మండలాల్లో సగటు దరఖాస్తుల సంఖ్య ఇలా వుంటే మారుమూల అటవీ ప్రాంతమైన ఎర్రావారిపాలెం మండలంలో మాత్రం రెండు షాపులకు గానూ 21 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన మండలాల కంటే కూడా ఎక్కువగా సగటున 11 దరఖాస్తులు రావడం గమనార్హం. చంద్రగిరి పరిధిలో ఒక్క తిరుపతి రూరల్ మండలంలోనే భారీగా దరఖాస్తులు వేశారు. ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ముఖ్యనేత పేరు చెప్పి దరఖాస్తుదారులను బెదిరించారనే ప్రచారం జరుగుతోంది. దరఖాస్తుల సంఖ్య తగ్గడం ఆ ప్రచారానికి ఊతమిస్తోంది.
- సూళ్లూరుపేట నియోజకవర్గం విషయానికొస్తే నాయుడుపేట పట్టణంలో 13 మద్యం షాపులుంటే సగటున 8 చొప్పున మొత్తం 105 అప్లికేషన్లు వచ్చాయి. సూళ్లూరుపేట పట్టణంలో 14 దుకాణాలుండగా సగటున 8 వంతున 114 దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండు మండలాల్లో అధికార పార్టీ కీలక నేత కుటుంబీకుల జోక్యంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని సమాచారం. అయితే మిగిలిన ఓజిలి, పెళ్ళకూరు, దొరవారి సత్రం, తడ తదితర నాలుగు మండలాల్లో మాత్రం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు.


- తిరుపతి, ఆంధ్రజ్యోతి

జిల్లా వ్యాప్తంగా దాఖలైన దరఖాస్తులు వివరాలు

మండలం	దుకాణాలు	దరఖాస్తులు
తిరుపతి అర్బన్	32	972
తిరుపతి రూరల్	12	387
రేణిగుంటలో	10	137
శ్రీకాళహస్తి	12	112
బుచ్చినాయుడు కండ్రిగ	5	62
కేవీబీ పురంలో	3	49
తొట్టంబేడు	3	16
ఏర్పేడు	7	44
నాగలాపురం	4	51
పిచ్చాటూరులో	3	43
సత్యవేడులో	10	120
వరదయ్యపాళెం	5	78
పుత్తూరు	7	78
నారాయణవనం	3	51
రామచంద్రాపురం	4	33
వడమాలపేట	4	68
చంద్రగిరిలో	7	81
పాకాల	5	28
చిన్నగొట్టిగల్లు	3	28
ఎర్రావారిపాల్లెం	2	21
గూడూరు	12	146
చిల్లకూరు	6	54
నాయుడుపేట	13	105
ఓజిలి	2	50
పెల్లకూరు	2	44
సూళ్ళూరుపేట	14	114
దొరవారి సత్రం	2	32
తడ	5	125
వాకాడు	4	66
చిట్టమూరు	4	61
కోట	7	119
వెంకటగిరి	9	175
బాలాయపల్లి	3	79
డక్కిలి	3	72

తిరుపతి అర్బన్, రూరల్‌లో పోటాపోటీగా..

తిరుపతి అర్బన్, రూరల్ మండలాల్లో పోటాపోటీగా మద్యం షాపులకు దరఖాస్తులు చేశారు. తిరుపతి రూరల్ మండలంలో 12 షాపులకు 387 వచ్చాయి. ఒకో షాపునకు సగటున 32 దరఖాస్తులు వచ్చాయి. తిరుపతి అర్బన్ విషయానికొస్తే మొత్తం 32 దుకాణాలకు గానూ 972 దరఖాస్తులు చేశారు. ఆ ప్రకారం చూస్తే దుకాణానికి సగటున 30 దరఖాస్తులు వచ్చాయి. మరికొన్ని మండలాల్లో కూడా ఈ తరహా పరిస్థితి కనిపించింది. బాలాయపల్లి మండలంలో 26, తడ మండలంలో 25, ఓజిలి మండలంలో 25, డక్కిలి మండలంలో 24 చొప్పున ఒక్కో షాపునకు సగటు దరఖాస్తులు అందాయి.






కిక్కు... ఎవరికో!

- మద్యం దుకాణాలకు ముగిసిన టెండర్లు
- 227 దుకాణాలు.. 3701 దరఖాస్తులు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 11: జిల్లాలో మద్యం దుకాణాలకు శుక్రవారం రాత్రితో దరఖాస్తుల పర్వం ముగిసింది. 227 దుకాణాలకు 3701 దరఖాస్తులు అందాయి. సగటున ఒక దుకాణానికి ఐదు నుంచి 25 దరఖాస్తులు అందాయి. వీటికి కట్టిన డిపాజిట్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ 74.02 కోట్లు సమకూరింది. ఇక, డిపాజిట్లు కట్టిన దరఖాస్తుదారుల్లో 'లక్కు' ఎవరిని వరించనుందనేది ఈనెల 14వ తేదీన తేలనుంది. ఆ రోజున తిరుపతిలో లాటరీ ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు. కాగా, అత్యధికంగా తిరుపతి అర్బన్‌లో 32 దుకాణాలకు 972.. అత్యల్పంగా తొట్టంబేడు మండలంలో మూడు దుకాణాలకు 16 దరఖాస్తులు మాత్రమే దాఖలయ్యాయి. తిరుపతి అర్బన్, రూరల్‌తో పాటు కొన్ని చోట్ల పోటాపోటీగా దరఖాస్తులు దాఖలవగా.. మరి కొన్నిచోట్ల తగ్గాయి. చివరి రోజున సాయంత్రం వరకు క్యూలో ఉన్న వారి వద్ద ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే వారికి మాత్రం ఏడు గంటల వరకు గడువు విధించింది. అందుకు సంబంధించి దరఖాస్తు రుసుము మాత్రం అర్ధరాత్రి 12 గంటల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశించిన విధానంలో మాత్రం రుసుము చేరే విధంగా చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఆ దరఖాస్తు చెల్లుబాటు అయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.



మద్యం షాపులకు 54 దరఖాస్తులు

వడమాలపేట, అక్టోబరు 11: మండలంలోని నాలుగు మద్యం దుకాణాలకు 54 దరఖాస్తులు వచ్చినట్లు పుత్తూరు ఎక్సైజ్ సీఐ మురళీ మోహన్ తెలిపారు. వడమాలపేటలో రెండు, అప్పలాయగుంట, తడుకు ఆర్ఎస్‌లలో ఒక్కో మద్యం దుకాణం ఉన్నట్లు చెప్పారు. మండలంలో మద్యం దుకాణాల ద్వారా 1.08 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు చెప్పారు.

అందరికీ విజయదశమి శుభాకాంక్షలు

తిరుపతి(కలెక్టరేట్/నేరవిభాగం), అక్టోబరు 11: విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ చేపట్టే పనులన్నీ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జేసీ శుభం బన్సల్, డీఆర్వో పెంచలకిషోర్ కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

మందు రేటు పెంచతారా?

- దుకాణం మూసివేసి మందుబాబుల నిరసన

వరదయ్యపాళెం, అక్టోబరు 11: వరదయ్యపాళెం మండలం గోవర్ధనపురంలోని మద్యం దుకాణ నిర్వాహకులు శుక్రవారం అధిక ధరలకు విక్రయించారు. క్వార్టర్ బాటిల్ రూ.150 ఉండగా రూ.160 చొప్పున విక్రయించారు. దీనిపై మందుబాబులు ప్రశ్నించడంతో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఆగ్రహించిన మందు బాబులు దుకాణాన్ని మూతవేయించారు. మద్యాన్ని అధిక ధరలకు ఎందుకు విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వడమాలపేట: వడమాలపేటలోని మద్యం దుకాణాల్లో క్వార్టర్ బాటిల్‌పై ఎంఆర్‌పీ కన్నా రూ.10 అదనంగా అమ్ముతున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలకు నాలుగు రోజుల గడువే ఉండటంతో.. కౌంటర్లలోని వారు రేట్లు పెంచి అమ్ముతున్నారు. పుత్తూరు ఎక్సైజ్ సీఐని వివరణ కోరగా.. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పుత్తూరు వార్తలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పుత్తూరు, అక్టోబరు 11 : పుత్తూరు మండలంలో శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అర్బన్ ఏఈ జయ సాయి తెలిపారు.

సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన అవనాక్షమ్మ

నారాయణవనం, అక్టోబరు 11: మండలంలోని సముదాయం గ్రామంలో వెలసిన టీటీడీ అనుబంధ ఆలయమైన అవనాక్షమ్మ ఆలయంలో సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తిరుచ్చి వాహనంపై ఊరేగించారు.

మహిషాపురమర్ధినిగా ద్రౌపదీ దేవి

పుత్తూరు టౌన్, అక్టోబరు 11: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పుత్తూరులోని ద్రౌపదిదేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో ద్రౌపది దేవి అమ్మవారిని మహిషారమర్ధినిగా అలంకరించారు. సుకుమారి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ క్రిష్టప్ప మెదలి, సభ్యులు మునిచంద్ర, దామోదరం, పురోహితులు మోహన్ పాల్గొన్నారు. పుత్తూరు రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న నాగాలమ్మ ఆలయంలో అమ్మవారు మధుర మీనాక్షిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి పద్మావతి, శ్రీనివాసులు శెట్టి, శ్రీకాంత్, జయశ్రీ, యువతీశ్వరి, సుధాకర్ ఉభయదారులుగా వ్యవహరించారు. అలాగే రాచపాళెం గ్రామంలో వెలసిన లక్ష్మీ కనకదుర్గమ్మను దుర్గాదేవిగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఉభయదారులుగా బీకే వనజ, కేశవరామ్ దంపతులు వ్యవహరించారు.

లక్ష్మీ కనకదుర్గమ్మకు ఎమ్మెల్యే భాను పూజలు



పుత్తూరు టౌన్, అక్టోబరు 11: మండల పరిధిలోని రాచపాళెం కొండపై వెలసిన లక్ష్మీ కనకదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ప్రతాప్‌రాజు ఆధ్వర్యంలో పురో హితులు ఆశీర్వచనాలు చేశారు. ఉభయదారులుగా ప్రతాప్‌రాజు, జయరామరాజు, గౌరి, మహేంద్ర, ఇందుమతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు జీవరత్నంనాయుడు, కార్య దర్శి ఎన్ఎన్.ధనపాల్, కౌన్సిలర్ బసంతి, టీడీపీ నాయకులు హరి, మణిరాజు పాల్గొన్నారు.

వేదమంత్రాలతో చండీహోమం

వడమాలపేట, అక్టోబరు 11: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. సాయంత్రం మహిళలు లలితా సహస్రనామార్చన పూజలు చేశారు. రాత్రి అమ్మవారిని పార్వతీదేవి మహాశివుని పూజించేలా కంచి మామిడి సేవ రూపంలో అలంకరించి మంగళ హారుతులిచ్చారు.

కేవీబీపురం ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ



కేవీబీపురం, అక్టోబరు 11: మండల ఎంపీడీవోగా రాధారాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె పిచ్చాటూరు నుంచి బదిలీపై వచ్చారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు



మహిషాషురమర్ధినిగా దక్షిణకాళికాదేవి, బెజవాడ కనకదుర్గ అలంకారంలో బజారువీధి కన్యకాపరమేశ్వరి అమ్మవారు, మహిషాసురమర్ధినిగా కనకాచలం కనకదుర్గమ్మ, మహిషాసురమర్ధినిగా ముత్యాలమ్మ, గాజుల అలంకారంలో ఏడు గంగల అమ్మవారు, మహిషాసురమర్ధినిగా బీపీ అగ్రహారం చిన్నగంగమ్మ

అసుర సంహారిని మహిషాసురమర్ధిని

శ్రీకాళహస్తి, అక్టోబరు 11: అసుర సంహారిని మహిషాసురమర్ధిని అంటూ భక్తులు అమ్మవార్లకు మొక్కారు. దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వివిధ రూపాల్లో ఆయా ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జ్ఞానప్రసూ నాంబిక ఉత్సవమూర్తి అమ్మవారిని మహిషాసురమర్ధిని అలంకారంలో అలంకరించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా ధూపదీప నైవేద్యాలు సమర్పించి ఆలయలో రంగులగోపురం వరకు ఊరేగించారు. ఇదే ఆలయంలో వెలసిన కనకదుర్గమ్మ ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి అనుబంధంగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ మూర్తి మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చారు. వేడాం గ్రామంలో వెలసిన దక్షిణ కాళికా దేవి మహిషాసుర మర్ధినిగా, బజారు వీధిలోని కన్యకా పరమేశ్వరి మూల మూర్తి ప్రత్యేకాలంకారం, ఉత్సవమూర్తి బెజవాడ కనకదుర్గమాత అలంకారంలో దర్శనమిచ్చారు.. పానగల్ లో వెలసిన గంగమ్మ ప్రత్యేక అలం కారంలో అమ్మవారుగా దర్శనమిచ్చారు. భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారు, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, పొన్నాలమ్మ, బీపీ అగ్ర హారంలోని చిన్నగంగమ్మ, పెద్దగంగమ్మ మహిషాసుర మర్ధినిగా, బహదూరు పేటలోని కన్యకాపరమేశ్వరి అభిరామి దేవిగా, తెట్టు ప్రాంతంలోని నల్లగంగమ్మ ప్రత్యేక అలంకారంలో, ఏడుగంగల అమ్మవారు గాజుల అలంకారంలో, విశ్వ బ్రాహ్మణ వీధిలోని గంగమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని నింబజాదేవి, అష్టలక్ష్మిగా, పూసల వీధిగంగమ్మ, శీతాలాంబ, త్రిశూలాంబ, సంతమైదానం అంకాళమ్మ, పీవీరోడ్డులోని అంకమ్మ అమ్మవార్లు విశేషాలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



మహిషాసుర మర్ధిని అలంకారంలో చాముండేశ్వరి, జ్ఞానప్రసూనాంబ

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఏర్పేడు, అక్టోబరు 11: అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి తిరుపతి వారిచే రాజులకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మడిబాక, ఎండీపుత్తూరు సదాశివపురం, కందాడు ప్రాంత ప్రజలు వైద్య పరీలు చేయించుకున్నారు. కంటి వైద్యనిపుణులు రాజేష్, ప్రియా సుమారు 70మందికి వైద్యపరీక్షలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేదు

శ్రీకాళహస్తి, అక్టోబరు 11: శ్రీకాళహస్తి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు రెండవ శనివారం అంతరాయం ఉండదని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

జ్ఞాన సరస్వతిగా మరగదాంబిక



నాగలాపురం, అక్టోబరు 11: సురుటుపల్లె పల్లికొండేశ్వ రాలయంలో మరగదాంబిక అమ్మవారు జ్ఞాన సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. సాయంత్రం అభిషేకం అనంతరం ఊంజల్ సేవ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ ఈవో లతా ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షించారు.

పిచ్చాటూరు: మండలంలోని రామగిరి అడవికండ్రిగ గ్రామంలో వెలసిన వాలీశ్వర స్వామి దేవాలయానికి అనుబంధ ఆలయమైన చెల్లెమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

ఎన్‌ఎంయూలోకి వైఎస్సార్ యూనియన్ నేతలు

సత్యవేడు, అక్టోబరు 11: సత్యవేడు ఏపీఎస్ ఆర్టీసీ డిపో ఉద్యోగులకు సంబంధించిన నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ)లోకి వైఎస్సార్ యూనియన్ నాయకులు చేరారు. స్థానిక ఎన్ఎంయూ కార్యాలయంలో డిపో వైఎస్సార్ యూనియన్ జిల్లా సెక్రటరీ బీఎస్‌బాబు, జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్, జోనల్ ప్రెసిడెంట్ కుమార్ సమక్షంలో యూనియన్‌లోని నాయకులు, సభ్యులు అందరూ 35 మంది ఎన్ఎంయూలోకి చేరిపోయారు. దీంతో సత్యవేడు డిపోలో వైఎస్సార్ యూనియన్ కనుమరుగైనట్లయింది. ఎన్ఎంయూలోకి చేరిన నాయకులకు, సభ్యులకు ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య యూనియన్ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

గుడిమల్లం ఆలయానికి రూ.5లక్షల విరాళం



ఏర్పేడు: గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నంనాయుడు దంపతులు రూ.5లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ మాజీ చైర్మన్ గిరినాయుడు నగదు స్వీకరించారు.

మహిషాసుర మర్ధినిగా కామాక్షమ్మ

వరదయ్యపాళెం: అంబూరులో వెలసిన కామాక్షమ్మ అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు నందకిషోర్‌రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెంగాళమ్మ ఆలయంలో అమ్మవారు కాళికాదేవిగా భక్తులను అనుగ్రహించారు.

మద్యం దుకాణాలకు 307 దరఖాస్తులు

సత్యవేడు: నాగలాపురం ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల నిర్వహణ కోసం శుక్రవారం రాత్రి 9 గంటల వరకు 307 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సీఐ దశరథరామిరెడ్డి తెలిపారు.

గుడిమల్లం అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



ఏర్పేడు, అక్టోబరు 11: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. వీటిని ఆలయ మాజీ చైర్మన్ గిరినాయుడు స్వీకరించారు. వేదపండితులు ఆమెను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

రేణిగుంట, అక్టోబరు 11: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. షేక్ రసూల్(72) గత నెల 28వ తేదీ శ్రీకాళహస్తి రోడ్‌లో రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో గాయపడి రుయా ఆస్పత్రిలో చేరాడు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ



వరదయ్యపాళెం, అక్టోబరు 11: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని వీకేఆర్‌వై కాలనీలో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి మాజీ సభ్యులు పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, నాయ కులు భువనేశ్వరి, తిలక్‌బాబు, బందిల సురేష్, దామోదర్‌రెడ్డి, మాధవయ్య, మహేంద్ర, నాగరాజు, సురేష్, రమేష్, మురళీరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



శ్రీకాళహస్తి: స్థానిక రాజీవ్‌నగర్ ఎస్టీ కాలనీలో శుక్రవారం విజయదశమిని పురస్కరించుకుని మహిళలకు బొజ్జల బృందమ్మ, బొజ్జల అనికారెడ్డి చీరలు పంపిణీ చేశారు.

జనావాసాల్లో బాణాసంచా దుకాణాలొద్దు

శ్రీకాళహస్తి, అక్టోబరు 11: జనావాసాల్లో బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఇవ్వొద్దని విద్యార్థి యువ జనసంఘాల నాయకులు ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డిని కోరారు. శుక్రవారం వారు ఆర్డీవోను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు కత్తి రవి, కోగలి మునిచందు, జాకీర్, అబి, సతీష్, విష్ణు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.